
# బండరాయి

-కె.బి.కృష్ణ.

ఉద్యోగం జీవితానికి ఆధారం. జీవితంలో ఉద్యోగం ఒక మజిలీ. ఆ మజిలీలో ఎన్నో బదిలీలు అలాగే జీవితంలో ఒక్కోసారి పైకీ, ఒక్కోసారి కిందకీ పరిస్థితుల ప్రభావం వలన జీవితం మారుతూ ఉంటుంది.

నరసరావుపేటలో మొదలుపెట్టి ఆంధ్రా, రాయల సీమలూ తిరిగి వచ్చి, విశాఖలో చివరి రిటైర్‌మెంట్



మిది సంవత్సరాలు ఉద్యోగం చేసి రాజమండ్రిల ైర్ అవుదామని అనుకుంటున్న నన్ను భగవంతుడ ాత్తుగా తోడూ నీడా లేకుండా చేసి ఏకాకిని చేశాడు

విధి విచిత్రం

ప్రేమ విచిత్రం

పెళ్ళి విచిత్రం...అలాగే

చావు విచిత్రం

అమ్మాయికి పెళ్ళిచేసి పంపించేశాను. పిల్లా పాపలతో ంగా ఉంది.

"నాన్నగారూ ఎటువంటి కష్టం వచ్చిపడింది. నేను ఏం సహాయం చేయగలను? అప్పుడప్పుడు వచ్చి ఉండడం తప్పితే" అంటూ వాపోయింది అమ్మాయి.

పిచ్చితల్లి

ఎవరికి ఎవరు? తాను మాత్రం శాశ్వతంగా కట్టుకుని ఉండిపోతుందా?

అబ్బాయి గెజిటెడ్ ఆఫీసర్, మంచి సంబంధమే చేశాను. వాడికి ఇద్దరు పిల్లలు, సుఖంగా ఉన్నారు.

"నాన్నగారూ, ఈ వయసులో అమ్మ ఎంతపని చేసింది? ఎలా ఉంటారు నాన్నా మావూరు బదిలీ చేయించుకోండి హాయిగా మా ఇంట్లో ఉండండి."అన్నాడు ఎలాగో. కాని ఆ మాటలు అంటున్నప్పుడు కోడలు అతణ్ణి చూస్తోన్న చూపులు నాకు గుచ్చుకున్నాయి.

పిల్లలు ఎదుగుతున్నప్పుడు నా శ్రీమతితో సుఖంగా, ఆనందంగా గడిపిన కాలం, నేను కాకినాడలో ఉద్యోగం చేసినప్పుడే! గాంధీనగరం పార్కులో పిల్లల్ని తీసుకుని సాయంత్రం పూట వాళ్ళు ఆడుకుంటూ ఉంటే ఏమిటో అంతులేని కబుర్లతో కాలక్షేపం చేసేవాళ్ళం. కాకినాడ కాజాలు, అప్పుడే కాచిన నెయ్యితో చేసిన పూతరేకులు, తాపేశ్వరం కాజాలు.

ఆ తీపి రోజులు

రసాలూరే జీవితం అందుకే...

కాకినాడ బదిలీ చేయించుకున్నాను.

ఆఫీసులో చేరిన రోజునే సంతాపాలు, పరామర్శలు, ఇవి జీవితంలో జరిగిన దుర్ఘటనలకు ఊరటనిస్తాయని అందరూ అనుకుంటారు. కాని నా ఉద్దేశ్యంలో అవి మానిపోయిన పుండును నొక్కినట్లుగా అనిపిస్తుంది.

మనసంతా చెదిరిపోయింది. ప్రశాంతంగా ఉన్న చెరువులో రాయివేసినట్లు.

"సార్ బావున్నారా?" ఎదురుగా ఒక యువతి.

"నువ్వు...."

"అవును నేను కుమారిని..."

కుమారి, నేను నా శ్రీమతితో కాకినాడలో మధురూహలతో తేలియాడే రోజులలో, తన కుటుంబ భారంతో చెల్లెళ్ళు, తమ్ముళ్ళను పైకి తీసుకురావడానికి తన జీవితాన్ని త్యాగంచేసి అవివాహితగా ఉండిపోయింది. ఆ రోజులలో ఆమె కోసం ఎంతోమంది పరితపించిపోయేవారు.

"ఏమిటి సార్ అంతగా ఆలోచిస్తున్నారు. జీవితంలో ఏదీ శాశ్వతం కాదు నన్ను చూడండి."

ఆమె మాటలకు అడ్డు వచ్చాను.

"కుమారీ నువ్వు ఇంకా..."

"లేదు సార్. నేను పెళ్ళి చేసుకోను. ప్రస్తుతం నేను బాధ్యతల నుండి విముక్తురాలనయ్యాను. కాని నా కోరికలకు, జీవితానుభవాలకు 'ఒక్క జీవితకాలం లేటు' అయ్యింది అంతే...."

ఒక్కోసారి అసంకల్పిత ప్రతీకార చర్యలాగా, మన నోటినుండి మాటలు వస్తుంటాయి.

అలాగే....

"కుమారీ, నేను ఎంతో ప్రేమగా చూసుకునే నా భార్యను విధి విడదీసింది. ఆమెను మర్చిపోలేను. కాని నాకు తోడుకావాలి. నాకు తోడుగా ఉంటావా? నీ ఆస్తి సంపదలు, ఏవీ వద్దు, నీ అనురాగం, ఆదరణ, ప్రేమ, అభిమానం, లాలన, అనునయం కావాలి. ఇస్తావా?"

అప్రతిభురాలైంది

బహుశః ఆ ప్రశ్న నా నుండి ఎదురుచూసి ఉండదు...ఎంతో అందంగా గిరజాల జుట్టు ముఖంపై పడుతూంటే కవ్వించే అందంతో ఉండే కుమారి తల వెంట్రుకలు అక్కడక్కడా తెల్లబడ్డాయి. ఎందుకు ఈ గుర్తులు! వయసు తక్కువ చెప్తామనా భగవంతుడు ఈ గుర్తులు పెట్టేది?

"సర్...నా బాధ్యతలు తీరిపోయి సుమారు ఐదు సంవత్సరాలయ్యాయి. మా అమ్మ నాకోసం ఇంకా సంబంధాలు చూస్తూనే ఉంది. ప్రతీవారు, ప్రతీ మగాడూ సారీ మీరూ మగాళ్ళే కదా నా దగ్గర ఎంత డబ్బుంది. నాకు ఉన్న ఇల్లు నాపేరనుందా లేదా నాకు ఏం నగలు ఉన్నాయి ఈ వివరాలు సేకరించడం తప్ప నా హృదయంపై అనురాగపు పన్నీటి జల్లుకురిపించే సహృదయులు దొరకలేదు. అందుకని నా హృదయం, మనస్సూ బండరాయి అయిపోయింది."

హేండ్ కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటున్నట్లుగా నటిస్తోంది. కాదు ఆమె కళ్ళు తుడుచుకుంటోందని నాకు తెలుసు.

"ఈ బండరాయిని సజీవ శిల్పంగా మలచు కుంటాను. నన్ను కరుణించు కుమారీ" అన్నాను.

"సారీ సర్..." అంటూ వెళ్ళిపోయింది.

కుమారిని చూసేక చాలా ధైర్యం వచ్చింది. దాంతో జీవితంలో క్షణం వెలుగు వచ్చినంతపనైంది. కాని కుమారి సారీ చెప్పేక కటిక చీకటి కమ్మింది మళ్ళీ జీవితంలో.

చీకటీ...

వెలుగూ...

ఇదే మనిషి జీవితం....

★


-కె.బి.కృష్ణ
అకౌంట్స్ ఆఫీసర్
స్పెషల్ ఆర్ అండ్ బి,
ఏడిబి సర్కిల్ కలెక్టరేట్ కంపౌండ్,
కాకినాడ - 533 004.


## గడ్డం


"ఒరే సుబ్బారావూ, నేను రోజుకి రెండుసార్లు గడ్డం గీస్తాను. మరి నువ్వూ?"

"రోజుకు 60,70 సార్లు."

"నీకేమైనా పిచ్చిగాని పట్టిందా?"

"కాదు నేను ఈ మధ్యనే సెలూన్‌లో గెడ్డాలు గీసే పనిచేస్తున్నాను."


-పాలుమూరి సంపత్‌కుమార్
ఇ.నం.3-8-17, రేచర్లపేట,
కాకినాడ-533 003.

పి. శ్రీనివాస రావు, ఎలక్ట్రీషియన్,కేరాఫ్:టి.ఎమ్.ఐ(పి)లిమిటెడ్,4-100 చందానగర్, హైదరాబాద్-500 138.